


**మధురగీతాల** మృదుల భావాలు మదిని చల్లగాహత్తుకుంటూ ఉంటే, జీవితంలో జయాన్నేతప్ప, పరాజయాన్ని రుచిచూడని మహా వీరునిలా గర్వంతో మురిసిపోతూ, మెత్తని రిక్లై-నింగ్ సీటులో విలాసంగా జేరబడి, కిటికీలోంచి కనబడే తెల్లని మబ్బుతునకలమీదుగా భవిష్యత్తును తీయగా ఊహించుకుంటూ, క్షణ క్షణానికీ దగ్గరవుతున్న మధుర క్షణాలను తలచుకుంటూ కూర్చున్నాను. చెవిలోని దూదిని చీల్చుకుంటూ విమానయంత్రాల ధ్వని హోరెత్తిస్తున్నది. నోటిలోని పంచదార బిళ్ల తీయని రసాన్ని అందిస్తున్నది. ఇంకొక క్షణంలో విమానం గరగరలాడేచప్పుడుతోబయలుదేరి హంస నడకతో నెమ్మదిగా నల్లని రన్వే ఒక చిగురుకు

చేరుకుని వెనుతిరిగింది. రెండు క్షణాలు అంతా స్తంభించిపోయినట్లయింది. వెంటనే చెవిని చిల్లులు పరచే హోరుతో, వెర్రిగాలిని నోట గొడుతూ, విమానం బాణంలా రన్వేను చీల్చుకుంటూ దూసుకుని పోసాగింది. అతి త్వరలోనే మబ్బులతో సవాలుచేస్తూ గగనంలో ప్రవేశించింది గాలిఓడ. ఎత్తైన మేడలతో, పచ్చని గంట స్తంభాలతో విలసిల్లుతున్న పాట్నా నగరం బొమ్మరిల్లులా అయిపోయి నెమ్మది నెమ్మదిగా వెనక్కుజరిగి చూపుకుఆనకుండామటుమాయమైపోయింది. తెల్లని గంగావాహిని నల్లగా, కాగితపు పడవలతో నిండిన వాననీటి కాలువలా కనిపిస్తూ దూరమైపోయింది. విశాలమైన పొలాలూ, మైదానాలూ, సెలయేళ్లూ, అడవులూ, కొండలూ మబ్బు తెరలలోనుంచి లీలగా కనిపిస్తూ వెనక్కు జరిగిపోతున్నాయి.

పాతికేళ్ల చిరుత్రప్రాయంలోనే పెద్ద పరీక్షలు పాసై, భారత ప్రభుత్వం తరపున నేపాలు దేశంలో పెద్ద జీతంమీద ఉద్యోగానికి వెళ్తున్న నాకు జీవితం అంతా వెలుగు దారిలా, పూలబాటలా కనిపించడంలో ఆశ్చర్యం లేదనుకున్నాను. ఉద్యోగపు హోదా ఆకర్షణ ఒకవైపు, నూతన ప్రదేశాల క్రొత్త అనుభూతులు పొందబోయే ఉత్సాహం ఇంకొకవైపు మనసును మత్తెక్కిస్తూంటే, ఒక గంటకుపైగా గాలిలో తేలియాడి, మొట్టమొదటిసారి విమాన ప్రయాణాన్ని దిగ్విజయంగా ముగించుకొని ఖాట్మండూ విమానాశ్రయంలో క్షేమంగా దిగాను.


ఉన్నత పర్వత పంక్తుల వలయంలో మధ్యగా ఉన్న ఖాట్మండూ నేలమీద గాలిలో తేలిపోతూ అడుగుపెట్టాను. నేను దిగగానే, అంతకుముందే నాకు బాగా పరిచితులై, నావంటి ఉద్యోగమే ఖాట్మండూలో చేస్తున్న రామచంద్రరావుగారూ, విమానాశ్రయంలోనే ఉంటున్న ఇంకొక తెలుగాయన వెంకటాద్రిగారూ కలుసుకొని నాకు స్వాగతం పలికారు. నాగురించీ, నా సామాను గురించీ జరుగవలసిన తతంగమంతా నెమ్మదిగా పూర్తయింది. వెంకటాద్రిగారినుంచి సెలవు తీసుకొని, ఆయన నాగురించి తీసుకున్న శ్రమకు కృతజ్ఞతను తెలిపి, జీపులో రామచంద్రరావు గారింటికి బయలుదేరాను.

ఖాట్మండూ నగరంచేరిన మరుక్షణంమంచీ ఒకవిధమైన కృత్రిమత్వం, నూతనత్వం నన్ను వేధించసాగాయి. ఎత్తు వల్లాలతో నిండిన రాజమార్గాలచుట్టూ మూగిన ఇరుకు సందులూ, తమ జాతీయ వేషభూషలలో బిలబిలలాడుతూ తిరిగే నేపాలీ స్త్రీ పురుషుల క్రొత్తముఖాలూ, తేవతేవకూ కావిళ్లలో సరఫరా అవుతున్న మాంసఖండాలూ మిశ్రమ భావాలతో మనసును ముంచెత్తి వేస్తున్నాయి. ఎక్కడో కొండల మధ్యకు విసిరివేయబడ్డట్లుగా ఉన్న ఈ మూల ప్రదేశంలో, భారతీయులను చూసినా ప్రాణం లేచివచ్చే సమయంలో, తోటి ఆంధ్రుణ్ణి చూడగానే ఎంత హాయిగా, ఆప్యాయంగా ఉంటుందో

*స్పందించే శక్తి హృదయానికి ఉంది. కనుకనే గాయపడుతుంది. ముక్కలే అవుతుంది ఒకొకప్పుడు. పగిలిన ముక్కలను పేరుకోవాలనే ఆసక్తికాని, శక్తికాని ఉండక పోవచ్చు. కాని, జీవితం అంతటితో నాశనం కావలసినదేనా?*

ఊహించుకోవడం కష్టంకాదు. రామచంద్రరావుగారూ, ఆయన భార్య పార్వతమ్మగారూ నన్నెంతో ప్రేమాభిమానాలతో ఆదరించారు. రెండు రోజులపాటు వారితోనే గడిపి, మూడో నాడు నాకోసం కేటాయించబడిన ఇంట్లో ప్రవేశించాను—విశాలమైన రవీంద్ర భవనంలో. ఊరికి ఐదు మైళ్ల దూరంలో, ప్రకృతిమాత తనకోసం ప్రత్యేకంగా చూసుకున్న పీఠ ప్రదేశంలో నా మకాము. సువిశాలమైన గదులు, క్రొత్త వార్నిషు పూతతో నిగనిగలాడే మంచాలు, కుర్చీలు, బల్లలు, పెద్ద పెద్ద గాజు తలుపులు, కిటికీలలోంచి స్పష్టంగా కనువిందు చేసే ఆకుపచ్చని చేలు, ఎత్తయిన కొండల మీదుగా దూరానమంచి స్వాగత వచనాలు పలికే మంచు కొండల ఉన్నత శిఖరాలు ఒక రమణీయమైన శృంగార ప్రకృతిని సృష్టిస్తూ ఉంటే, పూలబాటలపైన పయనించే నాకు తోడుగా నీడగా ఉండి, నా కన్ను నింపగలిగే కాంతచిత్రాన్ని ఊహించుకుంటూ నూతన జీవితానికి నాంది పలికాను.

నేను ఖాట్మండూ చేరిన నాల్గవనాడు ఆఫీసులో ఉత్తరాల పేటికనుంచి మా నాన్నగారు వ్రాసిన ఒకేఒక ఉత్తరాన్ని తొందరగా చదివేసి, చిరునవ్వు చిందిస్తూ ఇవతలికి వస్తూంటే, లోపలికి వస్తూ రామచంద్రరావుగారు పలుకరించారు. "మీకేవో రెండుత్తరాలున్నాయండీ, తీసుకోండి" అన్నాను,



గోపికాలోలుడు

చిత్రం—జి. లక్ష్మీనారాయణ (సంగారెడ్డి)

నా ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకుంటూ. "ఇప్పుడే వస్తానుండండి" అని ఆయన లోపలికి వెళ్లి తన ఉత్తరాలను తీసుకొని ఇవతలికి వచ్చారు. "ఇవాళ వెంకటాద్రిగారూ, రమణయ్యగారూ కుటుంబాలతో సహా మా ఇంటికి వస్తున్నారు. సరదాగా ఉంటుంది. మీరుగూడా రండి" అన్నారాయన. మరేమీ పనిలేకపోవడం వల్లా, ఇంకొక తెలుగువారినికూడా కలుసుకోవచ్చుననే ఉత్సాహంతోనూ వారితో బయలుదేరాను. దారిలో "మీకేదో ఉత్తరం వచ్చినట్లుందే?" అన్నారాయన. "ఏముందీ? మా నాన్నగారివద్దకు మంచి సంబంధాలు కొల్లలుగా వస్తున్నాయనీ, నేను దూరంగా వెళ్లిపోయాననీ, త్వరగా మా శాఖలో మంచి సంప్రదాయంగల సంబంధం నిశ్చయించుకొని పెళ్లి చేసుకొంటే బావుంటుందనీను" అన్నాను నవ్వుతూ. "లేకపోతే ఇతరకులం పిల్లనో, ఏ నేపాలీ పిల్లనో కట్టేసుకుని అగ్గిలాంటి తన వంశానికి మచ్చ తెస్తారేమోనని పరంధామయ్యగారి భయం!" అన్నారాయన హేళనగా. తేలిగ్గా నవ్వేసి ఊరుకున్నాము.

ఆనాడు చాలా హుషారుగా, సరదాగా గడిచిపోయింది. మాటల సందట్లో ఆ ఊళ్లోనే ఉన్న ఇంకొక ఆంధ్రులు రంగయ్య నాయుడు గారి ప్రసక్తి వచ్చింది. చాలా కాలంనుంచి ఇక్కడే కార్ల వర్తకం చేస్తున్నారట. వాళ్లమ్మాయి, శుభ, కలకత్తాలో ఇంటరు చదువుతున్నదనీ, ఆ తర్వాతి రోజునే వస్తున్నదనీ కూడా తెలిసింది. "రేపు వారి కుటుంబం, ఆయనా కూడా విమానాశ్రయానికి వస్తారు. మీకేం పనిలేదు కాబట్టి సరదాగా అలా రండి. కాస్సేపు కాలక్షేపం చెయ్యవచ్చు" అన్నారు వెంకటాద్రిగారు. సరేనన్నాను. రమణయ్యగారు కూడా వస్తున్నారు.

మర్నాడు విమానాశ్రయం దగ్గర నాయుడు గారితోనూ, వారి సతీమణి సుభద్రమ్మగారితోనూ పరిచయం అయింది. నాయుడుగారు చాలా హుషారుగా నవ్వించి, కవ్వించి మాట్లాడుతారు. సుభద్రమ్మగారు మితభాషిణి అయినా, ఆమె హృదయం నవనీతం వంటిదని తెలుసుకున్నాను. నాకు తెలియకుండానే ఆ కుటుంబం మీద మంచి ఆప్యాయత ఏర్పడింది. విమానాశ్రయం కాంటీనులోనే అంతా కలిసి భోజనం చేసి విమానంకోసం కాచుకుని కూర్చున్నాము. విమానం వచ్చి దిగగానే అందులోంచి శుభాదేవి ఖాట్మండూ నగరంతోబాటు ఏకంగా నా హృదయప్రవేశంకూడా చేసిందనడం అతిశయోక్తి కాదేమో! పరువంతో మెరుస్తున్న చామనచాయ, వంకీలు తిరిగి ఒత్తుగా ఉన్న వల్లని జుత్తూ, ఇంపారే వదనారవిందం, వంపులుతిరిగిన సన్నని శరీరం, పసిడిరంగులో నిగనిగలాడే కాశీ పట్టుచీరతో విమానంలోంచి దిగుతూ ఉంటే దివి నుండి భువికి దిగివస్తున్న మెరుపు తీగలా నా కళ్ల కానింది శుభ. ఆ నాటి రాత్రి నా ప్రమేయం లేకుండానే ఊహాసుందరి

శుభరూపాన్ని దాల్చుకుంది.

నాయుడుగారితోనూ, వారి కుటుంబంతోనూ నా పరిచయం రోజు రోజుకు అభివృద్ధి కాజొచ్చింది. దానికి కారణం బహుశా నేనే రోడ్డుమీద నడుస్తూ ఉన్నా, ఆయన కారులో వస్తూ నన్ను చూడడం, వెంటనే కారెక్కించేసుకొని వాళ్ళింటికి తీసుకువెళ్ళడం, వాళ్ళిల్లు బస్సుస్టాండుకు సమీపంలో ఉండడం అయి ఉండవచ్చు. తక్కిన తెలుగువారిని వారానికి ఒకటి రెండుసార్లు కన్నా కలియలేకపోయినా, ఒక పదిహేనురోజుల్లో నాయుడుగారింటికి పదిసార్లయినా వెళ్ళి ఉంటాను. ఈ కారణంగా శుభతో కూడా నాకు చనువు ఏర్పడింది.

ఆ రోజు ఉన్న తెలుగువాళ్ళమంతా "సుందరీ జల్"వద్ద వనభోజనం (పిక్నిక్) వేసుకున్నాము. పెద్దవాళ్ళం పదిమందీ, పిల్లలు ఎనమండుగురూ మొత్తం డజనున్నర మందీ కలిసి నాయుడుగారు ఏర్పాటుచేసిన చిన్న సైజు బస్సులో బయలుదేరాము. ఎత్తైన కొండలమీదనుండి సన్నని ధారగట్టి వెండి తీగలలాగా పాతాళంలోకి దిగిపోతున్న అతి సుందరమైన జలపాతం అది. అక్కడినుండి గౌరీశంకర్ మొదలైన ఎత్తైన మంచుకొండల శిఖరాలు నయనానందం చేకూరుస్తూ ప్రకృతి సౌందర్యాన్ని టన్నుల లెక్కలో మనకు అందజేస్తూ ఉంటాయి. ఆ చక్కని ప్రదేశంలో రాతిగుండెలు కూడా ఆనందంతో కరిగిపోయి, అందంలో లీనమైపోతాయి. అక్కడే మొదటిసారి నా చూపులూ, శుభ చూపులూ పరస్పరం కలుసుకొని మూగ బాసలాడుకున్నాయి. తెలియని ఆనందంతో మా లేత హృదయాలు పులకించినాయి. 'శుభ నాదే' అని వెర్రి ధైర్యంతో నా మనసు ఉవ్విళ్లూరి పరవళ్ళు ద్రొక్కింది. ఎంతో హుషారుగా, ఆనందంగా వనభోజనం దిగ్విజయంగా సాగిపోయింది.

ఆ మర్నాడు ఆఫీసుకు వెళ్ళుతూ దారిలో రామచంద్రరావుగారి ఇంటికి వెళ్ళాను, ఆ ముందురోజు ఆయన వద్దనుంచి తీసుకున్న టార్చిలైటు ఇచ్చేద్దామని.

"ఏమండీ, పిక్నిక్ ఎలా ఉంది?" గడ్డం గీసుకుంటూ ప్రశ్నించారాయన.

"ఓ! దివ్యంగా ఉండి ఉంటుంది. ముసలాళ్ళం మనమే పరవశమైపోతే, వయస్సులో ఉన్నవాళ్ళ వాళ్ల నడగాలా?" అంటూ కాఫీ గ్లాసు తీసుకు వచ్చి ముందు బెట్టారు పార్వతమ్మగారు. ఆమె భావం తెలియక తికమకపడి చూశాను.

"ఇంతకీ అబ్బాయిగారికి నిద్ర బట్టి ఉండదు రాత్రి. అసలు మీరు సుందరీజల్ చూశారా, లేకపోతే ఆ 'జల్' అనే పదాన్ని ఝల్లుగా మార్చుకున్నారా?" అని నవ్వుతూ ప్రశ్నించారు మళ్ళీ.

"ఏమిటే, పాపం అలా ఏడిపించేస్తావ్? నువ్వన్నట్లు పసిహృదయాలు కదూ?" అని శ్రుతి కలిపారు రామచంద్రరావుగారు, మీసాన్ని జాగ్రత్తగా కత్తిరించుకుంటూ.

"అబ్బే ఏంలేదండీ!" అని వేడి వేడి కాఫీ చప్పరించేశాను.

"ఏం లేకపోవడమేం? మీ చూపులు ఆవిడ మీద, ఆవిడ చూపులు మీమీద. ఏవో తీయని భావాలు. ఊహ కందని ఆలోచనలు....." అని మళ్ళీ వేళాకోళం మొదలెట్టారావిడ.

"అయితే మీకు మమ్మల్నే చూడ్డంతో సరిపోయింది కాని, సుందరీజల్ కాదన్నమాట" అన్నానేను మధ్యలో అందుకుని.

"ఒప్పుకొన్నారు కదా! అయితే బూరెలెప్పుడూ?" అని ఎదురు ప్రశ్న వేశారు.

"అసలదెక్కడేవ్? పరంధామయ్యగారిది నిప్పును నీళ్ళతో కడిగే సనాతనాచారం. నాయుడు పిల్లని తెచ్చి కోడలు చేస్తానంటే కాళ్ళు విరక్కొట్టి, నాలిక కోసేసి మరీ ప్రాయశ్చిత్తం చేస్తారు" అని నవ్వుతూ, మొహంమీది సబ్బును తుడుచుకొంటూ స్నానాల గదిలోకి దారి తీశారు రామచంద్రరావుగారు.

ఒక్కసారిగా నిర్మలమైన నీళ్లలో బండ రాయి వేసినట్లైంది. ఇంతవరకూ ఊహించని ఒక అగాధ సత్యాన్ని అమాయకంగా నా హృదయంలోకి తోసి కలచివేశారు. శుభను నేను ప్రేమిస్తున్నమాట వాస్తవం. కాని అంతవరకే నా భావాలు పరుగులెత్తాయి. భవిష్యత్తును గూర్చి ఆలోచన ఇంకా నా చిన్నమనసులోకి ప్రవేశించలేదు. ఇప్పుడొక్కసారిగా విరుచుకు పడింది. ప్రేమ అనే ఆదర్శపదంతో జీవితం వెళ్ళిపోదు. దీనికి పర్యవసానం ఇటు పెళ్ళైనా జరగాలి, లేక దానిని ఆదిలోనే త్రుంచి అవతల పారేసెయ్యాలి. రెండవది సాధ్యమా? అనుకోకుండానే పరిస్థితులు మమ్మల్ని కలిపాయి. నిన్నటితో ఆమె మనస్సు నాకూ, నా మనస్సు ఆమెకూ తెలిసిపోయాయి. మా మనసులు కలిసిపోయాయి. ఈ సంగతి మాకేకాదు, పార్వతమ్మగారికి, చివరికి తదితరులకు కూడా తెలిసిపోయే ఉంటుంది. 'శుభ నాది' అనే ధీమాను హృదయంలో పదిలపరుచుకున్న నేను, 'శుభ నాది కాదు' అని అదే హృదయానికి నచ్చచెప్పగలనా?

అయితే, మొదటిది మరీ దుస్సహం. ఆయన చెప్పినట్లు మా నాన్నగారి సనాతన ధర్మాలు నాకు బాగా తెలుసు. కులభేదం సంగతి దేవుడెరుగు. కొంచెంలో శాఖ వేరైనా, జాతకంలో చిన్న దోషం ఉన్నా సహించలేని తత్వం ఆయనది. నేను వేరే చోట్ల ఉన్నాననీ, హోటలు తిండి తింటాననీ, నేనంటే ఎంత ప్రేమైనా, నా సహపంక్తిని కూర్చునికూడా భోజనం చెయ్యరు. అలాంటిది నేను వేరే కులం పిల్లను పెళ్లి చేసుకున్నానంటే, ఇంక నాముఖం జన్మలో చూడరు. మనసు ఎంత నలిగిపోతున్నా సరే, నోటితో నన్ను తలవనైనా తలవరు. అది ఆయన పద్ధతి. ఒక్కసారి నా చిన్నతనం కళ్లకు కట్టినట్లైంది.



దైన్యం
చిత్రం—ఎస్. రత్నాకర్ (నిజామాబాదు)

అప్పుడు నాకు నాలుగేళ్ళు ఉండేవనుకొంటాను మా అమ్మ తరపున ఒక్కగాను ఒక్క పిన్ని ఉండేది. అంత పసితనంలోకూడా ఆమె నన్ను ఎంతో ముద్దుగా ప్రేమగా చూసేదని నాకు లీలగా జ్ఞాపకం. మా అమ్మమ్మా,తాతయ్యా కూడ పోయాక ఆమె మాతోనే ఉండేది. అలాంటిది మా ఇంటిపక్కనున్న ఒక ఇతర కులం యువకుడూ, ఆమే ఏదో అమాయకంగానే మాట్లాడుకుంటూ ఉండటం మా నాన్నగారి కళ్ళబడింది. వెంటనే తోకత్రొక్కిన త్రాచు అయిపోయారట ఆయన. మా పిన్నిని కట్టు బట్టలతో ఇంట్లోంచి గెంటించి వేశారట. మా అమ్మ, మాపిన్ని, ఊళ్లోవాళ్ళు ఎన్ని మొరలు పెట్టుకున్నా సంఘం కట్టుదిట్టాలతో శిలారూపం దాల్చిన ఆయన హృదయం ఇసుమంతైనా చలించలేదు. చివరికి తనవల్ల అనవసరంగా అపవాదు పాలైందని ఆ మరోకులం యువకుడే మాపిన్నిని, తనవారి నందరినీ ఎదిరించి, పెళ్లిచేసుకొని ఎక్కడికో వెళ్లిపోయాడని ప్రతీతి. రక్త సంబంధపు సహజప్రేమను మానుకోలేక మా అమ్మకూ, మా పిన్నికీ ఒకటి రెండేళ్ళు రహస్యంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూ ఉండేవట. కాని, మా నాన్నగారి కన్ను కప్పలేక, నోటిని ఎదిరించలేక మా అమ్మ అదిగూడా మానుకుంది. తర్వాత ఒక్క ఏడాదికే మా అమ్మ కన్ను మూయడం, ఆఖరి ఘడియల్లోకూడా మా పిన్నిని తలుచుకుంటే చాలు, మా నాన్నగారు కోపోద్రిక్తులు కావడం నాకు బాగా జ్ఞాపకం. అటువంటి పట్టుదలగల సనాతనుడైన మా నాన్నగారిని ఒప్పించి, నేను శుభను నా దానిగా చేసుకోడం అసంభవం. ఎదిరించి ఇంక జీవితమంతా ఆయనకు దూరం కావడంకూడా కష్టసాధ్యమే. కాని......

ఆరోజంతా కలతచెందిన మనసుతో సత

# ఆంధ్ర శారద!

## ఇ. రాధ

అశ్రు రాంజలు లివిగో అందుకోవమ్మా!
ఆంధ్రకవితానంద నవనందనమ్మ!
తరతరమ్ములనుండి చిరము మా ఇంట
తాండవించిన కొమ్మ తరలి రావమ్మా!

లలిత లలితపదాల మా కల్పవల్లి,
తలపు కెరటాలలో తేలి రాతల్లి!
నీ పాట విన్నంత నిను పాడినంత
ఏ పుణ్యవీథులనో విహరింతు నమ్మ!

నా హృదిని నీ రూపు నందముగ మలచి,
నా భావకుసుమాల మాల లమరించి,
నీ కంఠమున వేయ నెంతు మాతల్లి!
నా కోర్కె మన్నింపవే దయావల్లి!

మతిపోయాను. శుభను మరిచిపోనా? తండ్రివి కాదననా? ఇదే ప్రశ్న హృదయాన్ని పిండివేస్తున్నది. కలకబారిన గుండెతో ఇల్లు చేరుకుని, కాంఛా (వంటవాడు) చేసిన రెండు రొట్టెలు పొట్లోకి ఎక్కించి, సిగరెట్టు పొగ మీదుగా శూన్యంలోకిచూస్తూ ఉంటే, "హలో రావ్!" అంటూ ప్రవేశించాడు మా ఇంటి యజమాని రవీందర్ షంషేర్. కొన్నాళ్లపాటు నేపాళదేశాన్ని ఏకచ్ఛత్రంగా పాలించిన షంషేర్ల వంశజుడు మా రవీందర్. అధికారం నశించినా, హోదాల కేమాత్రం తక్కువలేదు. బ్రహ్మాండమైన భవనం, పొలాలు, తోటలు, సేవకులు.... ఓ! రాచరికాని కేమాత్రం కొదవలేదు. అయితే, రవీందర్‌లో మాత్రం గర్వాహంకారాలు పూర్తిగా శూన్యం. మనసిచ్చి హాయిగా మాట్లాడుతాడు. మనసులోని మాలిన్యాన్ని కప్పిపెట్టుకునిఆయనతో పిచ్చాపాటీ మొదలుపెట్టాను. అప్రయత్నంగా సంభాషణ కట్టుదిట్టాల మీదకూ, సాంఘికాచారాలమీదకూ మళ్లింది. రవీందర్ చిరునవ్వు నవ్వుతూ "మా నేపాలీల సాంఘికాచారాలు మీకు వింతగా ఉంటాయి రావుసాబ్. మీకున్న కట్టుదిట్టాలు మాకు లేవు. కాని కొన్నిరకాల కట్టుదిట్టాలు మాకూ ఉన్నాయి. అయితే మీకున్నవాటిని అక్షరాలా ఆచరించేవారు మీలో తక్కువ. అసలు లేరేమో! కాని మా కట్టుదిట్టాలు మేమంతా అక్షరం పొల్లుపోకుండా ఆచరిస్తాము. ఉదాహరణకి, వివాహం విషయం తీసుకోండి. వివాహం అనేది మనిషికి ఒకేసారి జరగాలి. అదీ తనకులంలోనే. ఆ తర్వాత పురుషుడు ఎందరు స్త్రీలను అనుభవించినా, ఏ కులం స్త్రీని అనుభవించినా తప్పులేదు. అలాగే స్త్రీకూడా. ఇంక తక్కువ కులాలవాళ్లలో ఎన్ని వివాహాలైనా తప్పులేదు. కాని వివాహం మాత్రం కులంలోనే జరగాలి. ఈవిధంగా అవినీతిలో నీతి మిళాయిస్తాము. ఈ నీతి తప్పడానికి వీల్లేదు. కట్టు లేకపోవడంలోనే ఒక కట్టుబాటు ఆచరిస్తాము. అలాగే ఆహారం విషయం. మాకు మాంసమూ, కోడిగ్రుడ్లూ మామూలు ఆహారమే. చివరికి దేవనివేదనకు కూడా పనికి వస్తాయి. అయితే, వెల్లుల్లి మాకు నిషేధం. మాలో ఎవరూ, చివరికి కులహీనులు కూడా వెల్లుల్లి ముట్టరు. కాని మీలో వెల్లుల్లి నిషిద్ధమైనా కూడా ముట్టనివారు అరుదు. మాకు కట్టుబడిలో నమ్మకం ఉంది. అవధిమేరకు అది మేము ఆచరిస్తాము. మా అనాచారంలో ఒక ఆచారం మిళితమై ఉంది. అది మేము తప్పము." ఇలా పిచ్చాపాటీ మాట్లాడుతూ కాస్సేపు గడిపి ఆయన వెళ్లిపోయారు. కాని ఆయన మాటలు కొరడా దెబ్బల్లా నాపై ఛెళ్ళుమనిపించి, గాయమైన హృదయాన్ని మరింత గాయపరిచాయి. చివరకు, వీళ్లకుకూడా కట్టుబాటు తప్పడం మహానేరం కాగా, పవిత్ర సనాతన కులంలో పుట్టిన నేను కులగౌరవం మంటగలిపి, శుభను వివాహం చేసుకుందామని లీలగా ఊహించిన నా మనస్సును తిట్టుకున్నాను. కాని, మనసు సమాధాన పడలేదు. పీడకలలతో రాత్రంతా భారంగా గడిచింది.

తర్వాతి రోజున ఏమీ తోచక విమానాశ్రయం వైపు బయలుదేరాను. వెంకటాద్రిగారు నన్ను చూస్తూనే "కంగ్రాచులేషన్సండీ!" అన్నారు.

"ఎందుకండోయ్?" అని ప్రశ్నించాను.

"చక్కని చిలక చిక్కినందుకు. ఇంకా ఎందుకండీ ఆలస్యం? త్వరగా శుభని పెళ్లిచేసేసుకోండి" అన్నారు.

నాకు నోట మాటరాలేదు. చివరికి తేరుకొని "అది అసంభవం" అని చెప్పాను.

"అయితే సారీ. మీరు ఆమెను ప్రేమించారనుకున్నాను" అన్నారు. ఆ మాటలోని హేళన నన్ను మోహాన కొట్టింది.

"శుభని ప్రేమించిందీ లేనిదీ నా హృదయానికి తెలుసు. కాని సాంఘికాచారాలు, ముఖ్యంగా మా నాన్న......" నామాట పూర్తికానేలేదు.

ఆయన గట్టిగా నవ్వుతూ "రెండిట్లో ఏది ముఖ్యం? మీరు హోటల్లో నాయరుచేతి వంటా, ఇప్పుడింటిదగ్గర కాంఛా చేతివంటా తిన్నప్పుడే మొదటిది ఎగిరిపోయింది. ఇంక రెండోది అంటారూ? పెళ్లి చేసుకోబోయేది మీరో, ఆయనో; మీతో జీవితాంతం సహజీవనం జరపబోయేది / మీ ఆవిడో, ఆయనో తేల్చుకోవడం మీవంతు. అయినా నాగరకత పెరిగిన ఈ కాలంలో శిథిలమైన సాంఘికాచారాలను ఉద్ధరించబూనేవారినీ, మారే కాలంతో మారలేని వృద్ధుల వచనాలను శిరసా వహించబోయే వారినీ మిమ్మల్నే చూశాను. అయినా, ఇంత చదువుకున్నవారై ఉండీ, మీ జీవితసమస్యని మీరే స్వతంత్రంగా చూసుకోవడానికి బదులు ఏవో అడ్డు చెప్తుతారేమిటి?" అని తేలిగ్గా చప్పరించేశారు.

పెనుతుఫానులో చిక్కిన నావ ఈ గాలి కటూ, ఆ గాలి కిటూ కొట్టుకుంటున్నట్లైపోయింది. ఎటూ తేల్చుకోవడానికి పాలుపోక కొట్టుకులాడిపోయాను.

ఆనాడు మధ్యాహ్నం సెలవు కావడంవల్ల వెళ్లిపోదామని బయలుదేరుతూంటే, నౌకరు వచ్చి "టెలిఫోన్ వచ్చింది, సార్!" అన్నాడు. ఫోనెత్తి "హల్లో!" అనగానే, అటునుంచినాయుడుగారు "ఏమండోయ్! మీ అవసరం వచ్చేసింది. సెలవేగా? వెంటనే వచ్చేయండి" అని నేను సమాధానం చెప్పేలోపున ఫోను పెట్టేశారు. ఏంచెయ్యడానికీ తోచక, వెంటనే ఇవతలకు వచ్చి, బస్సెక్కి నాయుడుగారింటికి వెళ్లాను. డ్రాయింగ్ రూములో ఆయనా, సుభద్రమ్మగారూ, శుభా కూర్చుని ఉన్నారు.

"ఏమిటండీ గిరాకీ?" అన్నాను, శుభవైపు చూపు వెళ్లకుండా ఆపుకోడానికి ప్రయత్నిస్తూ.


"అబ్బే, ఇవాళ భక్తపూర్ వెళ్దామని ప్రోగ్రాం వేసుకొన్నాము. కాని అర్జంటుగా ఒక పెద్దమనిషి వస్తానని కబురు పెట్టారు. నేనూ, సుభద్రా బయలుదేరడానికి వీల్లేదు. ప్రోగ్రాం కాన్సిల్ కావడానికి వీల్లేదని పేచీ పెడుతున్నారు శుభా

# పూలబాటలో వాడిముల్లు

అబ్బాయీను. అందుకని మీ ముగ్గురూ బయలుదేరి కార్లో వెళ్లండి" అని పురమాయించారు.

"నడవండి. తమ్ముడప్పుడే కారెక్కేశాడు." అంటూ విలాసంగా చూస్తూ, చూపుతోనే నన్ను కట్టేస్తూ బయలుదేరింది శుభ.

"ఆగవే. ఆయన్ని కొంచెం కాఫీ అదీ పుచ్చుకోనీ!" అంటూ సుభద్రమ్మగారు ఒక ప్లేటులో కారట్ హల్వా, పెసరపుణుకులూ, కాఫీ తీసుకువచ్చి ఇచ్చారు. వద్దనేమాట నోట పెగలక ఆమె తెచ్చినవి కడుపునిండా తిని, కాఫీ త్రాగి, శుభ వెనకాలే బయలుదేరి కారులో కూర్చున్నాను.




వెంటనే అమోఘముగా పని చేయును
కేశకామిని కాన్‌సెన్‌ట్రేట్
పరిశుద్ధమగు మూలికలతో తయారు చేయబడినది



దీనినే
క్రొత్త శిరోజములు
తిరిగి పెరుగుట
అనబడును

డాక్టర్ ఆర్. మోహన్ సి. బెక్స్ వేట్రిక్స్ (లండన్) సి. వి. ఎస్.-1.
వ్యాధి విచారణాధికారి, పంజాబు.

త్వరలోనే వెంట్రుకలు రాలిపోవడం ఆపబడి, కృశించి మృతప్రాయమైన వెంట్రుకల కుదుళ్ళను పునరుజ్జీవింపజేసి, ఇది క్రొత్తగా వెంట్రుకలు తిరిగి పెరగటానికి దోహదమిచ్చును. వెంట్రుకలకు, తల చర్మమునకు సంబంధించిన వ్యాధుల చికిత్సకు అనగా దురద చుండు తదితర సంబంధమైన జబ్బుల చికిత్సకు ప్రయోజనకరమైనది. (ప్రభుత్వ పరిశోధన లేబరేటరీలో పరీక్షింపబడినది.)
కేశకామిని కాన్‌సెన్ట్రేట్ క్వాలిటీ రు. 7-50. నిగనిగలాడు తీక్ష్ణమైన పట్టువలె మెత్తని నలుపువెంట్రుకలకు కేశకామిని హెయిర్ ట్రీట్‌మెంటు ఆయిలు రు. 3-00. పోస్టేజి అదనం.

For Agencies write to Manufacturers :

షెర్మన్ బ్రదర్స్, పి బి 2512, న్యూఢిల్లీ-5.

ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు (హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములు మినహా)

మినర్వా ఏజన్సీస్ (ఇండియా), పార్కు రోడ్, విజయవాడ-1.

కన్నుల పండువైన ఎన్నో దేవాలయాల మధ్య, పవిత్రమైన భక్తపూరు దర్బారు స్క్వేరులో, అప్రయత్నంగా శుభచేతిని నా చేతిలోకి తీసుకున్నాను. దేవాలయాల మీద స్పష్టంగా కనబడుతున్న శృంగార చిత్రాలు మా యౌవనోద్రేకాన్ని విజృంభింపజేసినాయి. నా హృదయంలోని వ్యతిరేక శక్తులన్నీ ఏకమై పోయినాయి. దూరంగా కనిపించే మంచుకొండలు నల్లని మబ్బుతెరల మధ్య అంతర్ధానమైపోయినట్లు నా హృదయరంగంలోంచిమానాన్నగారూ,రవీంద్రవంషేరూ దూరంగా తప్పుకుపోయారు. ఉద్రేకం ఉప్పొంగుతూంటే "శుభా, నాదానివౌతావా? నన్ను పెళ్లిచేసుకోడం ఇష్టమేనా?" అని అడిగేశాను. ఎరుపెక్కిన చెక్కిళ్లతో చేతిని విదుల్చుకుంటూ "మా నాన్నగారి నడగండి. నా కిష్టమే" అనేసింది. "రేపే!" అన్నాను, తేలికవడ్డ హృదయంతో.

ఆనాటి సాయంత్రం రామచంద్రరావుగారింటికి వెళ్లాను. ఆ వచ్చిన పెద్దమనిషిని దిగబెట్టి అక్కడినుంచి నాయుడుగారు వీరింటికి వచ్చారట. "నాయుడుగారికి మీ నాన్నగారు తెలుసుటండోయ్. మీరు పరంధామయ్యగారి అబ్బాయి అని మాటల సందడిలో చెప్పేసరికి 'ఏ పరంధామయ్యగారూ?' అని అడిగి తెలుసుకొని, ఆశ్చర్యపోయారు" అన్నారు రామచంద్రరావుగారు.

"మిమ్మల్ని అల్లుడు చేసుకోవాలనుకుంటున్నట్లున్నారు. పరంధామయ్యగారి అబ్బాయి అనేసరికి అది అసంభవం అని అనుకున్నట్లున్నారు. నీరు కారిపోయారంటే నమ్మండి" అన్నారు పార్వతమ్మగారు.

నేను నా నిశ్చయాన్ని వారికి చెప్పేశాను.

"జాగ్రత్తగా ఆలోచించుకోండోయ్" అని హెచ్చరించారు దంపతులిద్దరూ ఏకకంఠంతో.

"ఆలోచించుకొనే ఈ నిశ్చయానికి వచ్చానండీ" అని చెప్పి, వారి సెలవు తీసుకున్నాను.

మర్నాడు ప్రొద్దున్నే 'టిప్ టాప్' గా తయారై నాయుడుగారింటికి బయలుదేరాను. డ్రాయింగ్ రూములో నాయుడుగారొక్కరూ కూర్చుని ఉన్నారు. ఎప్పుడూ ఉల్లాసంగా ఉండే ఆయన ఎందుకో వాడిపోయి ఉన్నారనిపించింది. నన్ను చూడగానే ఉలిక్కిపడి కూర్చోమన్నారు. కాస్సేపు మౌనంగా కూర్చుని, ధైర్యం చిక్కబట్టుకొని, "మీతో ఒక విషయం మాట్లాడదామని వచ్చానండీ" అన్నాను.

ఆయన నాకేసి దీనంగా చూసి, "ఇక్కడ కాదు. అలా లోపలికి వంటింట్లోకి వెళ్దాం. రండి" అన్నారు. లోపల సుభద్రమ్మగారు కళ్ళు తుడుచుకుంటూ కూర్చున్నారు. వారిద్దరి ముఖాలూ వాలో ఎందుకో భీతిని గొల్పాయి.

నాయుడుగారు నాకేసి చూసి "శుభని మీ

# గృహవైద్యం

14

## కాలిన పుండు

### శ్రీహరి

"ఓహో! రామన్నయ్యగారా? రండి, రండి. పెళ్ళి అని ఊరికి వెళ్ళారట. ఎక్కడ? ఎవరికి? ఏ గడబిడా లేక జరిగిందా? మీకేమిటి లెండి! ఇది పెళ్ళిళ్ళకారు. మాఘమాసం నుంచి పెళ్ళిపై పెళ్ళి, విందుపై విందు....."

"ఉండండి స్వామీ! ఉండండి. పెళ్ళట! విందట! నాకు చాలు చాలు అనిపించింది."

"అదేమిటి? ఒక్క విందుకే మీకు ఇంత విసుగు పుట్టిందేమిటి? ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించారా?"

"అదేమీలేదు లెండి. అలాటిచోటికి నేను వెళ్ళుతానా? వెళ్ళినచోట మీ వదిన చేసిన పనులు, పెట్టిన యాతనలు, అబ్బబ్బ! చాలు భగవంతుడా అనిపించాయి. పెళ్ళినాడు మీ వదిన పెళ్ళివారి వంటింట్లోకి వెళ్ళింది. అక్కడ పొయ్యిమీద బాణలిలో నేయి సలసలమంటూంటే, అరిసెలు వేసింది. అరిసెలు పడీపడగానే మరిగేనేయి నాలుగువైపులకూ చిమ్మి, ముఖం, కాళ్ళు, చేతులు — అంతా మానె."

"అరెరె! తరువాత?"

"మీ వదిన ఒక టార్జాన్ కేక వేసింది. ఆ కేకతో పెండ్లి పందిరి దయ్యాల కొంపలాగ అదిరిపోయింది. ఇలాటి పనులు నీకు వద్దు; ఒకచోట కూర్చుని ఉండు — అని చెబితేకూడ నన్ను ఒక మగవాడని అనుకుంటేగదా వినడానికి?"

"సరే! బాగా అన్నారు. మీకు మీసాలున్నది చాలదూ మగవారనడానికి? తరువాత ఏం జరిగింది? ఏమి చేశారు?"

"తర్వాత ఎవరో ఒకరు కొంచెం తేనె తెచ్చి కాలినచోట రాచాడు. మరొకడు మారిన దోసె పిండి ఉంటే, దానిని రాచాడు. ఎవరెవరో, ఏమిటేమిటో వారివారికి తోచినట్టు చేశారు. ఆనాడంతా మంటలు, మంటలు అని గోల పెట్టింది. మరునటిరోజు ఉదయం లేవగానే అక్కడక్కడ బొబ్బలు కనబడ్డాయి. కొన్ని బొబ్బలు చితికి నీరు కారుతున్నది. ఇదంతా చూచి బయలుదేరి వచ్చేశాను. మీ వదినను ఇంట్లో వదిలి, ఇదో వస్తానంటూ ఇక్కడికి బయలుదేరి వచ్చాను."

"ఇంతకే మీకు పెళ్ళి విందులంటే రోతపుట్టిందా? రాముని పిల్లికి పాలంటే కలిగినట్టు అసహ్యం పుట్టిందా? ఇదిగో! ఈ సీసాలో కొంచెం చమురున్నది. దీనిని తీసుకొని ఆ కాలిన పుండ్లమీద అప్పుడప్పుడు చరుముతూఉండండి. చూద్దాము."

* * *

పదిరోజుల తర్వాత వచ్చాడు రామన్నయ్య నవ్వుతూ. "ఏమిటి , అన్నగారూ, మళ్ళీ పెండ్లి పిలుపు! ఎప్పుడు? ఎప్పుడు ప్రయాణం?" అని అడిగాను.

ఆయన నవ్వుతూ "ఒక పెళ్ళికి వెళ్ళి వచ్చిన అనుభవం ఇంకా పూర్తికాలేదు. పుండ్లు ఎండి పోయాయికాని, ఎండినచోట తెల్లగా బొల్లిలాగ ఉండిపోయింది. చూడడానికి అసహ్యంగా ఉంది" అన్నారు.

"ఆగండి. వేప పట్ట తెచ్చి, రోటిలోవేసి మెత్తగా చితకగొట్టి, కొంచెం నీళ్ళుపోసి, కషాయం కాచండి. వేపపట్ట ఎంత వేయాలి, నీళ్లెంత పోయాలి అనే నియమమేమీ లేదు. ఏదో కొంత పరిమితితో కషాయం కాచండి. కాచిపెట్టిన మరునటి రోజు కషాయాన్ని చేతితో గలబరిస్తే నురుగు పుడుతుంది. ఆ నురుగును తెల్లగా కనిపించేచోట దినం రెండు మూడు పర్లు పూస్తూరండి. ఇలాచేస్తే పూర్వపు *రంగు తిరుగుతుంది. ఎలాటి పొక్కులుగాని,* కదుపులుగాని ఉండవు" అన్నాను.

(1) వేడివేడి మానెగాని, పులుసుగాని, నీళ్ళుగాని, పాలుగాని పడితే చర్మం కాలుతుంది. కాలిన పదార్థం పడినప్పుడు ఆ స్థలానికి అఘాతం (దెబ్బ) తగులుతుంది. ఆ దెబ్బవల్ల ఆ స్థలంలో ఎక్కువ రక్తంగాని, రక్తంలో ఉండే లసికగాని ధారాళంగా ప్రవహిస్తుంది. అందువల్లనే ఆ చర్మంకింద ఉండే స్థలంలో సులభంగా లసిక చేరి, బొబ్బలు పుడుతాయి. వీటికి చల్లదనం *కలిగించే వస్తువులు వేయాలి. బొబ్బలు తగ్గ*డానికి ఘనపదార్థం అవసరం. కనుక పిండిగాని, తేనెగాని రాచాలి. పిండివేసి రుద్దరాదు. రుద్దితే బొబ్బ చితికి పుండవుతుంది. కనుక బొబ్బమీద పిండి జాగ్రతగా రాచాలి.

(2) కలబంద అనేది మీ అందరికీ తెలిసే ఉంటుంది. అది పొడుగాటి దళసరి ఆకు. దానిని కలబందపట్ట అనీ అంటారు. దాని అంచులు రెండింటిలోను ముండ్లుంటాయి. దానిని చాకుతో నిడివిగా గీస్తే, తాటిముంజె వంటి తెల్లని గుజ్జు కనిపిస్తుంది. ఇది చాల చేదు. ఈ ముంజెవంటి తెల్లని గుజ్జును కాలిన చోట పెడితే చల్లగా, హాయిగా ఉంటుంది.

(3) తెల్లగుగ్గిలం బజారులో దొరుకుతుంది. ఇది పడమటికనుమ, గోదావరీతీరం, సింధు మొదలయిన ప్రాంతాలలో పెరిగే ఒకరకమైన చెట్టు జిగురు. దీనినే గుగ్గిలం అంటారు. ఒక పలం గుగ్గిలం తెచ్చి మన్నుగా

---

కిమ్మని అడగడానికి వచ్చారు. అవునా?" అన్నారు. తల ఊపాను.

"అది అసంభవం." గద్గదమైన కంఠంతో ఆయన తీక్ష్ణంగా అన్నారు.

"మధూ" అంటూ ఆపుకోలేని దుఃఖంతో సుభద్రమ్మగారు నన్ను పొదివి పట్టుకుని నా ముఖాన్ని తన గుండెకు ఆనించుకుని విలపించారు.

ఈ హఠాత్పంఘటనకు నా హృదయం ద్రవించి కాళ్ళక్రింది భూమి గిర్రున తిరిగి ఫెళఫెళార్భటులతో పగిలిపోయి, జగమంతా స్తంభించిపోయింది. ఆమె కౌగిలిలోంచి బల వంతంగా ఇవతలికి విదుల్చుకుని అర్థంలేని చూపులను వారిద్దరిమీదా ప్రసరింపజేశాను.

"అవును, నాయనా. సుభద్ర నీ పిన్ని. నీ తల్లికి ఏకైక సోదరి. అర్థంలేని అనుమానాలతో సంఘంనుంచి వెలివేయబడి నిలువ నీడలేక నాతో కలిసి తనవారినీ, నావారినీ వదిలేసి, దేశాన్ని వదిలేసి, ఇక్కడ జీవిస్తున్న అభాగిని. శుభ నీ చెల్లెలు. మేము సంఘ బహిష్కృతులమని ఎవరికీ తెలియదు; చివరికి శుభకి కూడా. నీకు చెప్పక తప్పలేదు. కాని శుభకు తెలియనివ్వకు" అంటున్న ఆయన వచనాలు నా చెవిలో దూరి దూరనట్లు మాయమైపోయినాయి.

"పిన్నీ!" అని మృదువుగా ఒక్కసారి పలికాను. ఆమె పాదధూళిని నా శిరసుపై జల్లుకొని వారిద్దరూ పిలుస్తున్నా వెనక్కు చూడకుండా త్వరగా ఈవలికి వచ్చేశాను. గేటు దగ్గర విలాసంగా నించుని నా రాకకు ఎదురుచూస్తున్న శుభను కావాలని గమనించకుండా చరచరా నడుస్తూ దాటిపోయాను.

ఎంతో ఆప్యాయతతో చూసిన ఖాట్మండూ ఆంధ్రులకుగాని, మిత్రులకుగాని కృతజ్ఞత తెలుపకుండానే ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి, ఆ మధ్యాహ్నమే బరువైన హృదయంతో రెండవసారి విమానం ఎక్కాను. "వెలుగునీడల జలతారు తెరలలో..." వంటి నిరాశా భావాలు హృదయాన్ని పెళ్లగిస్తూ ఉంటే, జీవితం పూలబాట కాదు, ముళ్లబాట అనే కఠిన సత్యాన్ని మనసు శిథిలమైపోయాక గ్రహించి, మళ్ళీ మన దేశంవైపు పయనమయ్యాను. ★